క్లుప్తంగా

లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా చూడాలి



నందిగామ టౌన్: ప్రభుత్వ లేఅవుట్‌లలో లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ పేర్కొన్నారు. పట్టణంలోని అనాసాగరం సమీపంలోని లేఅవుట్‌లోని గృహ నిర్మాణాల పురోగతిని మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లేఅవుట్‌లలో వీధి దీపాలు, తాగునీటి వసతి, రోడ్లతో పాటు లబ్ధిదారులకు అవసరమైన అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, తహసీల్దార్ సురేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మునేరుకు వరద నీరు

పెనుగంచిప్రోలు: ఎగువ ప్రాంతాల్లో ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు మునేరుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో మంగళవారం పెనుగంచిప్రోలు వద్ద అధికారులు భద్రతా చర్యలు చేపట్టారు. మునేరుకు వరద వస్తుండటంతో ఆయకట్టు రైతులు వరి నాట్లు ముమ్మరంగా వేస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలి

కంచికచర్ల: రాష్ట్రీయ కృషి వికాస్‌యోజన పథకంలో భాగంగా జిల్లా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో కంచికచర్ల, వీరులపాడు మండలాల్లోని వ్యవసాయశాఖ, ఉద్యాన అసిస్టెంట్లకు స్థానిక రైతు భరోసా కేంద్రంలో శిక్షణ తరగతులు మంగళవారం నిర్వహించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ వనరుల కేంద్ర అధికారి డీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని, రసాయన ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువులను వాడితే అధిక ఫలసాయంతో పాటు వ్యవసాయ ఖర్చులు తగ్గుతాయని అన్నారు. మిత్ర పురుగులను పెంచేలా చూడాలని, పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలన్నారు. సూక్ష్మ, స్థూల పోషకాల లోపాలు వాటి యాజమాన్య పద్ధతిపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో నందిగామ డివిజన్ ఏడీఏ బికే శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి కే విజయకుమార్, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ట్రైనీ ఎస్‌ఐగా మణికంఠ

జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు పోలీస్ స్టేషన్ ట్రైనీ ఎస్‌ఐగా సలాది నాగ సాయి మణికంఠను నియమిస్తూ విజయవాడ పోలీస్ కమిషనరేట్ నుంచి మంగళవారం ఉత్తర్వులు వచ్చాయి. స్టేషన్‌లో నాలుగు నెలల పాటు అన్ని బాధ్యతలు నిర్వహించనున్నారు.

భూ రీసర్వే పనుల పరిశీలన



జగ్గయ్యపేట: మండలంలోని అనుమంచిపల్లి, గండ్రాయి గ్రామాల్లో జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్స్ త్రివిక్రమరావు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా అనుమంచిపల్లి గ్రామంలో ఏపీ, తెలంగాణ రాష్ట్ర సరిహద్దులను పరిశీలించి సర్వే అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గండ్రాయిలో భూ రీసర్వే పనులు, పంటపొలాల్లో సరిహద్దు రాళ్లను, గ్రామ మ్యాప్‌ను పరిశీలించారు. మండల సర్వేయర్ అనూష్ బాబు, సర్వేయర్లు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 15లోగా ఐటీ రిటర్న్స్ దాఖలు చేయాలి

కంచికచర్ల: స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో కంచికచర్ల, వీరులపాడు పెన్షనర్ల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు సానె రామ్మోహనరావు మాట్లాడుతూ పెన్షనర్లు సెప్టెంబర్ 15లోగా ఆదాయ పన్ను రిటర్న్స్‌దాఖలు చేయాలని అన్నారు. ఇన్‌కంటాక్స్ నిబంధనల ప్రకారం ఆర్థిక సంవత్సరంలో తమ ఆదాయం రూ.3 లక్షలు దాటితే తప్పకుండా ఇన్‌కంటాక్స్ సబ్మిట్ చేయాలన్నారు. 87ఏ ప్రకారం రూ.7.75 లక్షల లోపు ఆదాయం ఉన్న వారు టాక్స్ చెల్లించనవసరం లేదని తెలిపారు. సబ్ ట్రెజరీలో ఫారం-16 తీసుకొని వెంటనే రిటర్న్ దాఖలు చేయాలన్నారు. సంఘ కార్యదర్శి ముండ్లపాటి పోతరాజు, నాయ కు లు నాగేశ్వరరావు, లక్ష్మణరావు, చాపలమడుగు స్వర్ణలత, కేవీవీ రమణమూర్తి పాల్గొన్నారు.

బైక్ ట్యాంక్ కవర్‌లోని రూ.1.50 లక్షలు చోరీ

పెనుగంచిప్రోలు: బైక్ ట్యాంక్ కవర్‌లో పెట్టిన నగదు చోరీ అయిన ఘటన పెనుగంచిప్రోలులో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జిడ్డు మారయ్య తన ఇంటి ముందు బైక్ పెట్టి లోపలకు వెళ్లి వచ్చే సరికి ట్యాంక్ కవర్‌లో పెట్టిన రూ.1.50 లక్షలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అర్జున్ తెలిపారు.

ప్రజా సమస్యలు విస్మరించిన బాబు

- వైఎస్సార్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు
- భీమవరంలో బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ

వత్సవాయి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామన్న నేతలు హామీలను విస్మరించారని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని భీమవరం గ్రామంలో బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా తన్నీరు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ప్రజాసమస్యలు పట్టించుకోకుండా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెడుతున్నారని, రానున్న రోజుల్లో కూటమి నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పాలనను గాలికొదిలేసిందని మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు కంపెనీలకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటుందని ఆరోపించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయటం లేదన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో కూడా రైతులకు అందాల్సిన పరిహారం అందలేదని, రైతుల పట్ల చంద్రబాబుకు ప్రేమ లేదని అన్నారు. మహిళలకు రుణాలు ఇస్తామని, ఉచిత బస్సు పథకం అమలు చేస్తామని, నిరుద్యోగులకు భృతి ఇస్తామని మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని ఇంటికి పంపడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా శంకరరావు, రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి చిన్నా, నాయకులు నంబూరు రవి, కనగాల రమేష్, శ్రీనివాస గౌడ్, సత్యశ్రీనివాస్, గూడూరు నరసింహారావు, రంగారెడ్డి, చింతకుంట్ల వెంకటరెడ్డి, గంగిపోగు రమేష్, నరమనేని వెంకటేష్, కొట్టే నగేష్, తదితరులు పాల్గొన్నారు.



భీమవరంలో మాట్లాడుతున్న తన్నీరు నాగేశ్వరరావు

బాబుకు ప్రజలు బుద్ధి చెప్పటం ఖాయం

చందర్లపాడు(నందిగామ టౌన్): ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు తొందరలోనే ఉన్నాయని జెడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు అన్నారు. చందర్లపాడు మండలంలోని కాసరబాద, ఉస్తేపల్లి, బొబ్బిళ్లపాడు గ్రామాలలో మంగళవారం రాత్రి బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజలను మోసం చేసిన ప్రభుత్వాలు, పార్టీలు ఎక్కువ కాలం మనుగడ సాధించిన దాఖలాలు లేవన్నారు. మోసం అన్ని వేళలా మంచిది కాదని ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమని చెప్పారు. రానున్న కాలంలో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజలకు మంచి జరుగుతుందని చెప్పారు. అనంతరం కాసరబాద గ్రామ పార్టీ కన్వీనర్‌గా చిల్లా శ్రీనివాసరావు, ఉస్తేపల్లి కన్వీనర్‌గా షేక్ రంజాన్, బొబ్బిళ్లపాడు గ్రామ కన్వీనర్‌గా గుడిబండ రామ్మోహన్‌రెడ్డిలను నియమించినట్లు తెలిపారు. నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, వెలగపూడి వెంకటేశ్వరరావు, గుడేటి శ్రీనివాసరావు, బుగ్గినేని సురేష్, పలువురు నాయకులు, ఆయా గ్రామాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమి ఏడాది పాలన అట్టర్‌ఫ్లాప్

వీరులపాడు: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన అట్టర్ ఫ్లాప్‌గా నిలిచిందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గూడెంమాధవరం, జగన్నాథపురం గ్రామాలలో మంగళవారం రాత్రి బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేసిన ప్రజలకు పథకాలు పూర్తిగా అమలు చేయకుండా మోసం చేస్తున్నారన్నారు. అమ్మఒడి పథకాన్ని తల్లికి వందనంగా పేరు మార్చారు తప్ప గత ప్రభుత్వంలో పథకాన్ని పొందిన వారిని కూడా అనర్హులుగా చూపుతూ పథకాలు ఎగ్గొడుతున్నారని మండిపడ్డారు. 13 నెలల కూటమి పాలనలో గ్రామాలు అభివృద్ధిలో అట్టడుగు స్థాయికి చేరుతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు చేస్తున్న మోసపు పాలన గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం గూడెంమాధవరం గ్రామ పార్టీ కన్వీనర్‌గా బండి మురళి, జగన్నాథపురం గ్రామ కన్వీనర్‌గా ఇదా నరసింహారెడ్డిలను నియమించినట్లు చెప్పారు. నాయకులు నువ్వుల విశ్వనాథం, సర్పంచ్‌లు బండి విజయ్‌పాల్‌రెడ్డి, బండి సునీత, నాయకులు చనుమోలు వాసు, జ్ఞానరెడ్డి, బండి మురళి, దొంతి శ్రీనివాస్ రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు అంటేనే మోసం

నందిగామ రూరల్: ముఖ్యమంత్రి చంద్రబాబు అంటేనే మోసానికి నిదర్శనమని ప్రజలకు పూర్తిగా అర్థమైందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంగునూరు కొండారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నెలకుదిటి శివనాగేశ్వరరావు, మండల కన్వీనర్ మంచాల చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని పెద్దవరం, లింగాలపాడు గ్రామాలలో మంగళవారం రాత్రి బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసేందుకు నిరంతర కృషి చేస్తే, కూటమి పాలనలో మాత్రం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎగ్గొట్టేందుకు చంద్రబాబు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. చంద్రబాబు మోసాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. పార్టీ వ్యవసాయ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నాయకులు పెసరమల్లి స్టాలిన్, గాడిపర్తి రామకృష్ణ, బొల్లినేని శ్రీనివాసరావు, పారుపల్లి హరిబాబు, సూరా కృష్ణ, సింగంశెట్టి నాగేశ్వరరావు, మల్లికార్జునరావు, పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీలపై ప్రశ్నిస్తే కేసులు పెడతారా...

కంచికచర్ల: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి ప్రజాసమస్యలు పట్టించుకోకుండా తమ నాయకులు, కార్యకర్తలు హామీలపై ప్రశ్నిస్తునందుకు కేసులు పెడుతున్నారని వైఎస్సార్ సీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు వేమా సురేష్‌బాబు అన్నారు. కంచికచర్ల వసంతకాలనీలో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు ఆదేశాల మేరకు మంగళవారం బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ కాలవ పెదబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు కంపెనీలకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటోందని అన్నారు. కోట్ల విలువ చేసే విజయవాడ ఆర్టీసీ పాత బస్టాండ్ స్థలాన్ని మార్కెటింగ్ వ్యాపారం చేసుకునేలులు కంపెనీకి అప్పనంగా కట్టబెట్టిందని, దీన్ని ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. అమ్మ ఒడి పథకం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన నుంచి వచ్చిందన్నారు. కానీ చంద్రబాబు మాత్రం తల్లికి వందనంగా పేరు మార్చి మంత్రి లోకేష్ ఆలోచన నుంచి పుట్టిందని అన్నాడని, చంద్రబాబుకు మతి భ్రమించటం వల్లే ఇలా మాట్లాడారని అన్నారు. ఎంపీటీసీ సభ్యుడు మాడుగుల మధుబాబు, నాయకులు వేమా శివకోటి, దేవిరెడ్డి శ్రీనివాసరావు, దూండీ, ఎం పాండురంగారావు, మేకల బాబు, దేవరకొండ గురవయ్య, గోపీ నానిరెడ్డి, బుచ్చిబాబు, రాజు పాల్గొన్నారు.

కూటమి పాలన మోసాలమయం

గుమ్మడిదుర్రు(పెనుగంచిప్రోలు): ఎన్నికల ముందు ఇష్టానుసారంగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని వైఎస్సార్ సీపీ ఎంపీపీల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మార్కపూడి గాంధీ అన్నారు. మంగళవారం మండలంలోని గుమ్మడిదుర్రు గ్రామంలో బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని పార్టీ మండలాధ్యక్షుడు పొన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకుల మోసాన్ని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. గత జగనన్న ప్రభుత్వంలో ఏ ఒక్కరూ పథకాలు అందలేదని చెప్పేవారు కాదని, జగనన్న పాలనను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకుంటున్నారన్నారు. అనంతరం క్యూఆర్ కోడ్ ఆవిష్కరించారు. సర్పంచ్ నక్కా కమల, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి పెంటయ్య, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు చేని రాంబాబు, నియోజకవర్గ ఎస్సీసెల్, గ్రీవెన్స్ సెల్, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కీసర లోకేశ్వరరావు, బోశెట్టి బ్రహ్మం, మెండెం రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు వేమూరి ప్రవీణ్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు బొడ్డు రవి, సొసైటీ మాజీ అధ్యక్షులు పోపూరి రామకోటేశ్వరరావు, పొన్నం శివాజీ, పిడికిటి కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు చుంచు బెనర్జీ, కోలా రామారావు, కంచేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



గుమ్మడిదుర్రులో క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న గాంధీ, పక్కన కోటేశ్వరరావు తదితరులు



లింగాలపాడులో క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న నాయకులు



కాసరబాదలో క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న నాయకులు



జగన్నాథపురంలో క్యూఆర్ కోడ్‌లను ఆవిష్కరిస్తున్న నాయకులు



కంచికచర్ల వసంత కాలనీలో..

రెండు ఇసుక లోడు లారీలు స్వాధీనం

చిల్లకల్లు(జగ్గయ్యపేట): తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తోట సూర్య శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని జాతీయ రహదారి పక్కన ఆటోనగర్‌లో సోమవారం అర్ధరాత్రి లారీల ద్వారా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. దీంతో సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బందితో వెళ్లి మంగొల్లు వెళ్లే రోడ్డులో రెండు లారీల్లో ఇసుక లోడ్ చేస్తుండగా గుర్తించి పట్టుకున్నామన్నారు. ఉదయం సమయంలో ఉచిత ఇసుక పేరుతో ట్రాక్టర్లతో ఇసుక తీసుకు వచ్చి, ఈ ప్రాంతంలో డంప్ చేసి, రాత్రి వేళల్లో లారీల్లో తెలంగాణకు తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ లారీలు తెలంగాణ వెళ్లేందుకు ఎస్కార్ట్‌గా కారును కూడా గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. జగ్గయ్యపేట, కోదాడకు చెందిన ఇద్దరు యజమానులు, డ్రైవర్లపై వాల్టా చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. లారీలను కూడా సీజ్ చేశామన్నారు.



స్వాధీనం చేసుకున్న ఇసుక లారీలు

తల్లిపాలతో బిడ్డకు సమతుల ఆహారం

నందిగామ రూరల్: బిడ్డకు తల్లిపాలు పట్టటం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం తప్పుతుందని సీడీపీవో లక్ష్మీభార్గవి పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలతో పాటు పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలను తాగించటం వల్ల బిడ్డకు సమతుల ఆహారం అందుతుందన్నారు. తల్లిపాలు బిడ్డకు అవసరమైన పోషకాలను సరైన నిష్పత్తిలో అందిస్తుందన్నారు. బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలల కాలంలో విధిగా తల్లిపాలను అందించటం వల్ల బిడ్డకు జీర్ణకోశ సంబంధిత సమస్యలు ఉత్పన్నమవ్వవని తెలిపారు. తల్లి పాలలోని ఫాటీ ఆసిడ్స్ పిల్లలలో మెదడు పని తీరు మెరుగుదలకు ఎంతో దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు కరుణకుమారి, వెంకట్రావమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పెనుగంచిప్రోలులో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది

తల్లిపాలలో రోగ నిరోధక శక్తి

పెనుగంచిప్రోలు: తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలను ఆరు నెలలు పాటు ఇవ్వటం ద్వారా పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సువర్చల, విమల, నాగమణి, రాజ్యలక్ష్మి, మంజుల ధనలక్ష్మి, జ్యోతి, ఆయాలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠమైనవి

వీరులపాడు: తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమైనవని ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ ప్రభావతి పేర్కొన్నారు. మండలంలోని వెల్లంకి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటేనే పాలు తాగే బిడ్డకు సమతుల ఆహారం అందుతుందన్నారు. బిడ్డ పుట్టగానే ముర్రుపాలు పట్టించాలని తెలిపారు. బిడ్డకు ముర్రుపాలు పట్టటం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుందని చెప్పారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బకాయిలు విడుదల చేయాలి

కంచికచర్ల: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కంచికచర్ల మండల శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలోని కంచికచర్ల, పరిటాల, గొట్టుముక్కల, గనిఆత్కూరు, పెండ్యాల, గండేపల్లి, పాఠశాలల్లో మంగళవారం చేపట్టామని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఉపాధ్యాయులకు రావల్సిన బకాయిలు పీఆర్సీ, డీఏ, ఎరన్డ్‌లీవులు తదితర సమస్యల సాధనకై ఉద్యమం చేస్తామన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు పులి శ్రీనివాసరావు, కోపూరు నాగేశ్వరరావు, కే నాగేశ్వరరావు, కామా ప్రభాకరరావు, కే ఫణీంద్రకుమార్, మేరుగు రామారావు, జి.కృష్ణ, వెంకట్, పీ కుమారస్వామి, ఎస్.నాగార్జున, ఎం. రామారావు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియాను వాడుకోవాలి

మంగొల్లు/దేచుపాలెం (వత్సవాయి): రైతులు భూమిలో చల్లే యూరియా, డీఏపీలను తగ్గించుకుని నానో యూరియా, డీఏపీలను వాడుకోవాలని ఏడీఏ సి.భవాని తెలిపారు. మంగళవారం మంగొల్లు, దేచుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఎరువులను తగిన మోతాదులో వాడుకోవాలన్నారు. విచ్చలవిడిగా వాడడం వల్ల అనర్థాలు జరుగుతాయని చెప్పారు. రైతులు పంటనమోదు చేయించుకోవాలన్నారు.

అక్రమ కట్టడాలు సాగిస్తే చర్యలు

నందిగామ రూరల్: ప్రభుత్వ, దేవదాయ శాఖకు చెందిన భూములలో అక్రమ కట్టడాలు చేపడితే సహించేది లేదని తహసీల్దార్ సురేష్ బాబు తెలిపారు. పట్టణ శివారు చందాపురం రోడ్డులో చేపడుతున్న అక్రమ కట్టడాలను మంగళవారం ఆయన అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయానికి చెందిన భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, ఆలయ అనువంశిక ధర్మకర్త, ఈవో హైకోర్టును ఆశ్రయించటంతో స్టే ఇచ్చినట్లు చెప్పారు. హైకోర్టు స్టే ఇచ్చినా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయనే సమాచారం రావటంతో సిబ్బందితో వెళ్లి నిర్మాణ పనులను నిలుపుదల చేశారు. హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చర్యలుంటాయని తెలిపారు. సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు చేరువగా వాట్సప్ గవర్నెన్స్

నందిగామ టౌన్: ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకే కూటమి ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌పై అవగాహన కలిగించేందుకు మంగళవారం పట్టణంలోని పలు ప్రధాన వీధుల్లో ర్యాలీ చేశారు. ఆమె మాట్లాడుతూ పాలనను ప్రజల వద్దకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తుందని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, తహసీల్దార్ సురేష్‌బాబు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో వాట్సప్ గవర్నెన్స్ అవగాహనా ర్యాలీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిల్లకల్లు గ్రామంలో సచివాలయ సిబ్బంది ప్రధాన సెంటర్‌లో ర్యాలీ నిర్వహించి వాట్సప్ గవర్నెన్స్ విధి విధానాలను ప్రజలకు వివరించారు. ఎస్‌ఐ తోట శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ కిషోర్, కార్యదర్శి శివాజీ, సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణం తగ్గించాలి

పెనుగంచిప్రోలు: పెంచిన అన్ని రకాల విద్యుత్ చార్జీలు తక్షణం రద్దు చేయాలని సీపీఎం నాయకులు దారా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయటంతో పాటు స్మార్ట్ మీటర్లను తొలగించాలని కోరుతూ మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని, మళ్లీ చార్జీలు పెంచమని కూటమి నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరచి ఏడాదిలో విద్యుత్ బిల్లులు విపరీతంగా పెంచారన్నారు. సీపీఎం నాయకులు రామారావు, బాబు, తురక కొండలు, అంకులు పాల్గొన్నారు.



పెనుగంచిప్రోలులో విద్యుత్ సిబ్బందికి వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

విద్యుత్ చార్జీలను తగ్గించాలని ధర్నా

నందిగామ రూరల్: విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో పేదలపై మోయలేని భారాన్ని మోపిన కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్‌లను ఏర్పాటు చేసి మరింత దోచుకునేందుకు యత్నిస్తోందని ప్రజా సంఘాల నాయకులు సుప్రజ, చుండూరు సుబ్బారావు, కటారపు గోపాల్ పేర్కొన్నారు. విద్యుత్ చార్జీలను తగ్గించటంతో పాటు స్మార్ట్ మీటర్‌లను తొలగించాలని కోరుతూ స్థానిక విద్యుత్ శాఖ ఏడీ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విద్యుత్ చార్జీలు పెంచబోమని అవసరమైతే తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నెలల కాలంలోనే విద్యుత్ చార్జీలను పెంచి సామాన్యుడి జీవనాన్ని దుర్భరం చేస్తున్నారన్నారు. ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్‌లను పగలగొట్టమని చెప్పిన నేతలే అధికారంలోకి వచ్చిన తరువాత మీటర్‌లను ఏర్పాటు చేయిస్తున్నారని మండిపడ్డారు. పెంచిన సర్దుబాటు చార్జీలను తగ్గించటంతో పాటు స్మార్ట్‌మీటర్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సయ్యద్ ఖాశీం, చనుమోలు సైదులు, గోపీనాయక్, కట్టా చామంతి, లాజర్, కరి వెంకటేశ్వరరావు, రఘు, పుల్లయ్య, హనుమంతరావు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు బిగిస్తే ఉద్యమం చేస్తాం

కంచికచర్ల: స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రభుత్వం తక్షణమే నిలుపుదల చేయాలని, ప్రజాభిప్రాయ సేకరణను అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ హరికృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద స్మార్ట్ మీటర్ల బిగింపు నిలుపుదల చేయాలని మంగళవారం ఆందోళన చేశారు. అనంతరం విద్యుత్‌శాఖ ఏఈకి వినతి పత్రం అందజేశారు. హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లను పగులకొట్టాలని నారా లోకేష్ చెప్పారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లు బిగించవని అభయం ఇచ్చారని గుర్తుచేశారు. ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యులు మర్రిపూడి జీనేపల్లి స్వామి లక్కిశెట్టి ఆంజనేయులు బడేటి దాజు బండారు శ్రీను కడియాల సత్యనారాయణ చింతకుంట్ల కోటేశ్వరరావు ఒంటిపులి రాజు కోనేటి వెంకట్రావు, పులి రాజు ఎం వెంకటేశ్వరరావు షేక్ జాఫర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యసేవలు అభినందనీయం

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

జగ్గయ్యపేట అర్బన్: జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా వైద్యపరంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్యసేవలు అభినందనీయమని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. పట్టణంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ, జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంగళవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. సభాధ్యక్షులుగా జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ వ్యవహరించగా, విశిష్ట అతిథులుగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఎంజీఆర్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ మాదాల శ్రీనివాస్, అపిరాన్ హెల్త్‌కేర్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీనివాస్, ఎండీ అనిత, అపిరాన్ హెల్త్ కేర్ బెంగుళూరు హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కృష్ణప్రసాద్, సైబర్ దంత వైద్యశాల ప్రతినిధి డాక్టర్ పి.శ్రీనివాస్, వాగ్దేవి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి.సురేష్, కన్నెబోయిన రామలక్ష్మి, ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, పక్కన ఎమ్మెల్యే తాతయ్య తదితరులు